**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
తేది : 07 సెప్టెంబర్, 2020.

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం :** **కుక్కునూరు, వేలేరుపాడు, పోలవరం మండలాల్లో గోదావరి వరద బాధితులను ఆదుకోవాలని కోరుతూ...**

**ఆర్యా!**

ఇటీవల గోదావరికి వచ్చిన వరదల వల్ల కుక్కునూరు, వేలేరుపాడు, పోలవరం మండలాలు ముంపునకు గురయ్యాయి. ఈ మండలాలకు ఆగష్టు 12,13 తేదీల్లో వరద తీవ్రంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోకపోవడంతో అనేక కుటుంబాలు వరదల్లో చిక్కుకున్నాయి. సకాలంలో బోట్లు ఉపయోగించి వీరిని సురక్షిత ప్రాంతాలకు తరలించలేదు. ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాల్లో సైతం పరిమితికి మించి ఎక్కువ మందిని ఉంచారు. కరోనా విస్తరిస్తున్న నేపథ్యంలో కనీస జాగ్రత్తలు తీసుకోలేదు. వరద తీవ్రత వల్ల ఈ మండలాల్లో అనేక ఇళ్ళు దెబ్బతిన్నాయి. అలాగే పంటలు నీటమునిగి దెబ్బతిన్నాయి. పునరావాస శిబిరాలలో సకాలంలో నాణ్యమైన ఆహారం కూడా అందించలేదు. ప్రభుత్వం ప్రకటించిన రేషన్ గానీ, రూ.2000లు ఆర్థిక సహాయం గానీ ఇంత వరకు వీరికి అందలేదు. ప్రభుత్వం ప్రకటించినవి ఇచ్చి వెంటనే ముంపు ప్రాంతాల బాధితులను ఆదుకోవాలని కోరుతున్నాము.

**(1)** పూర్తిగా దెబ్బతిన్న ఇళ్ళకు, పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్ళకు నష్టాన్ని బట్టి పరిహారం చెల్లించాలి. వరదపట్టిన ఇళ్ళకు రూ.10వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలి.

**(2)** ప్రభుత్వం ప్రకటించిన బత్యం అలాగే ఆర్థిక సహాయం వెంటనే అందించాలి.

**(3)** వరదల వలన నష్టపోయిన పంటలకు రైతులకు ఎకరాకు రూ.20వేలు చొప్పున పరిహారం చెల్లించాలి.

వెంటనే తగు చర్యలు తీసుకొని వరద బాధితులను ఆదుకోవాలని కోరుతున్నాము.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి